
కోపూరు వెంకటేశులు

# నిర్ణయం




రమణికి ఆ రోజు చాలా బాధగా ఉంది. తాను బుద్దెరిగి నప్పటి నుంచి ఇప్పటికి వరకు తనను కనీనం దండించడం కూడా చేయని తండ్రి, ఎంతో ఆత్మీయంగా చూనుకొనే అన్నలు, ఆప్యాయంగా, అపురూపంగా చూనుకొనే అమ్మ..... ఇలా ఇంట్లో వారితో పాటు స్నేహితులు, బంధువులు ఎవ్వరూ, ఇంత వరకూ ఏ విషయంలోనూ తనని దుయ్యబట్ట లేదు. ప్రతి బిడ్డకూ తల్లి తండ్రులపై మమకారాలు ఉండవచ్చు. ఉండక పోవచ్చు కానీ రమణి విషయం అలా కాదు తల్లి తంద్రులంటే ఆమెకు అమితమైన ప్రేమ. తాను ఆ ఇంట్లో జన్మించడమే ఓ వరంలా భావించేది. తండ్రిని తాహతుకు మించిన కోర్కెలు కోరి విసిగించేది కాదు.

ఇంత గౌరవం ఇన్నాళ్ళూ కాపాడు కుంటూ వచ్చి, చివరకు ఇంట్లో నలుగురి. ముందు తన నిర్ణయం చెప్పేసింది. మామూలుగా ఏ విషయంలోనూ తనేం చెప్పినా ఇంట్లో అందరూ ఒప్పుకొనే వారు. కానీ ఈ విషయంలో అలా జరగదని తనకు తెలును. ఇంట్లో ఈ విషయం చెప్పినందుకు ఇబ్బంది పడతారనీ తెలును. ఇబ్బవంది పడతారో లేదో కానీ తనకు ఇబ్బంది కలిగించే విషయం మాత్రం ఇంట్లో బాహాటంగా చెప్పాలనుకొంది. చెప్పడం తనకు చాలా అవనరం. ఎందుకంటే అది తన జీవితానికి నంబంధించింది కాబట్టి. తన నిర్ణయాలకు ఇంట్లో ఎన్నడూ వ్యతిరేకత లభించక పోవడం అదృష్టంగా భావించేది. కానీ మితి మీరిన అదృష్టం అనర్థహేతువని అర్థమయ్యింది. విషయం చెప్పేశాక మనన్సు చిన్న బుచ్చుకొంది. "చెప్పి తప్పు చేశానేమోనని", ఏదయితే అదే కానీ లే చెప్పడం నాకు మంచిది అన్న నిజం తనను అయోమయ స్థితి నుంచి కొంత తేరనిచ్చింది.

విజయశ్రీ ఇంటికి వెళ్తున్నానని అమ్మతో చెప్పి, నరానరి పార్కుకెళ్ళింది రమణి. విజయశ్రీ, రమణి స్నేహితురాలు. విజయశ్రీ కుటుంబం, రమణి కుటుంబానికి సాన్నిహిత్యమయింది కూడా. పార్కులో కూడా ఏమీ తోచక " ఇక విజయశ్రీ ఇంటి కెళదామని లేచి" బయలుదేరింది. దారి పొడవునా విజయశ్రీతో నయినా విషయం వివరించి తను చేసింది తప్పా? కాదా? అన్న నంశయాన్ని తేల్చుకోవాలనే ఆలోచనలే.

విజయశ్రీ ఇంట్లోనే ఉంది.

"రావే రమణి రా రా. ఏమిటే నిన్నా మొన్న వూర్లో లేవా? ఇటు రావే లేదు"

ఎన్ని రోజులిలా వుంటావని అడుగను. ఇతడు కాకపోయినా వేరే వాళ్ళు యింతక న్నా మంచివారొస్తారన్న నమ్మకం నాకు లేదు. పైగా అబ్బాయి మంచివాడని ఆ నోటా, ఈనోటా విన్నాను. బుజ్జగింపుగా అన్నాడు మధుసూదనరావ్.

"ఏమిటో మీ ఆలోచనలు. నేను మాత్రం ఈ పెళ్ళి చేసుకోను" నిక్కచ్చిగా చెబుతూ తన గదిలోకె వెళ్ళిపోయింది.

**************************

తను ఎలాగూ తల్లి తండ్రులను "ఈ పెళ్ళి వద్దు అని ఒప్పించను లేదు, ఒప్పించి వారి మనస్సు నొప్పించనూ లేదు. అందుకని అవతల వారి నుంచి "మాకు మీ అమ్మాయి వద్దు" అనేలా చేయాలని వారికి వుత్తరం రాసింది.

"వాళ్ల చవల మనస్తత్వం గురించి, డబ్బు వ్యామోహం గురించి, వాళ్లబ్బాయికి కనీసం మంచి భార్యను సంపాదించి పెట్ట మనీ, తాను ఈ పెళ్లికి సుముఖంగా లేననీ. మీ సంబంధానికి ఓ నమస్కారం అంటూ, చివరగా" ఈ ఉత్తరం దయచేసి "మా నాన్నకు చూపించవద్దు. రాసినట్టు తెలువ నూ వద్దనీ" వేడుకొంది.

* * *

ఈ ఉత్తరంం వినయ్ వాళ్లింటికి చేరే సరికి వినయ్ ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. వా ళ్లమ్మా నాన్నా అదే ఊళ్లోని తన నాన్న స్నేహితుని బిడ్డ పెళ్లికి వెళ్లారు. ఉత్తరం వెనక సెండర్స్ నేమ్, అడ్రస్సు ఉన్న చోట రమణి వాళ్ల ఊరు చూశాడు. సంతకం అర్థం కాలేదు. అది కచ్చితంగా రమణి వాళ్ల నాన్న నుంచి పెళ్లి విషయమై రాసిన ఉత్తరమయి ఉంటుందని విప్పేడు. కవర్ పై తన నాన్న పేరున్నా కూడా.

తీరా చదివేసరికి విషయం అర్థమై, అప్పుడే రమణి వాళ్ల ఊరికి బయలుదేరా డు వినయ్.

* * *

రమణిని డైరెక్ట్‌గా కలవడం ఇష్టం లేక వాళ్లింటి దగ్గర్లో ఉన్న టీ స్టాల్‌లో రమణి స్నేహితులెవరని, వాళ్ల ఇల్లు ఎక్కడని వివరాలడిగేడు వినయ్. ఆ టీ షాపు వాడు విజయశ్రీ గురించి చెప్పి, ఇల్లు రూటు, గుర్తులు చెప్పి పంపించాడు. టీ డబ్బుల్తో పాటు మిగిలిన చిల్లర తీసుకోకుండా వెళ్లి పోయాడు వినయ్.

విజయశ్రీ ఇంటి తలుపుకొట్టాడు వినయ్.

విజయశ్రీ తలుపులు తెరిచింది.

"ఎక్స్‌క్యూజ్ మి" అనేంతలో

"ఏమిటీ మీరిలా వచ్చారు" పెళ్లి చూపు ల్లో వినయ్‌ని చూసింది విజయశ్రీ. కానీ వినయ్ విజయశ్రీని అంతగా గమనించలే దారోజు.

**చ**క్కెర దొరక్క మనం ఇబ్బందిపడుతుంటే ఆగ్నేయ లండన్‌లో ఓ మహిళ ప్రతి రోజూ రెండు పౌండ్ల చక్కెర తినేస్తోందట. ఆవిడ పేరు మేరీ హార్టన్. గత పది సంవత్సరాలుగా ఆవిడకీ అలవాటు ఉందట. అయినా 45 సంవత్సరాల వయస్సు గల ఆవిడకు బొజ్జ పెరగడంగానీ, బరువు పెరగడంగానీ జరగలేదు.

ఈ అలవాటు ఆమెకు ఇరవై సంవత్సరాల క్రితం మొదలైంది. పెళ్లయిన కొత్తల్లో అప్పుడప్పుడు చెమ్చాతో చక్కెర తింటం ద్వారా మొదలైన ఈ అలవాటు ఇప్పుడు ప్లాస్టిక్ సంచీలతో నోట్లో వంచుకునేదాకా వచ్చింది. పైగా ఆవిడకు ధూమపానం కూడా అలవాటట.




మరో అయిదు నిముషాల్లో ప్రత్యక్షమ యారు రమణి, విజయశ్రీ.

దగ్గరికి వచ్చేక

విజయశ్రీ వైపు "పర్సనల్ మాట్లాడాల న్నట్టు సైగ చేశాడు. విజయశ్రీ పక్కకెళ్లిపో యింది.

"మీ ఉత్తరం అందింది"

"పొగురుగా రాసి ఉంటే క్షమించండి"

"ఛఛ.... అవేం మాటలండీ. నిజంగా నాకు మా అమ్మా నాన్న కట్నం విషయం చెప్పలేదు. "డబ్బు అడిగారా అని అడిగితే 'ఏదో వాళ్లమ్మాయికి వాళ్ల సంతోషం కోసం ఇస్తున్నారని నాకు చెప్పేరు'. నిజంగా నాకు కట్నం తీసుకోవడం ఇష్టం లేదండీ. మీరు నాకు నచ్చారు. ఈ ఉత్తరం చదివాక...... ఇంకా....! మీరు "ఊ" అనండి. కట్నం లేకుండా నేను పెళ్లి చేసుకొంటాను. అదీ నా మాటలపై పూర్తి నమ్మకం ఉంటేనే. లేకుంటే "నేనో దురదృష్టవంతుడినని సర్దుకుంటా.... ఇంతకన్నా వేరే చెప్పాలని రాలేదు" అంటూ లేచి రమణి అభి ప్రాయం తనకనవసరం అన్నట్టు కొన్ని ముందుకి కదిలాడు.

"ఆగండి.... మీరు చెప్పాల్సింది చెప్పి వెళ్లిపోతున్నారు. నేను చెప్పేది వినా లిగా...." అంది రమణి. వినయ్ దగ్గరగా వచ్చాడు.

"మీరు కట్నం వద్దంటున్నారు. కానీ మీ అమ్మా నాన్న కట్నంపై చాలా ఆశలు పెట్టుకున్నట్టున్నారు. కట్నం తేలేని నన్ను మీరు కనుపాపలా చూసుకున్నా వారు మాత్రం మీలానే చూసుకుంటారని నమ్మకం ఏమిటి"

"విజయశ్రీ అంటే"

"నేనే నండీ"

"మరేమీ అనుకోనంటే, రమణి నోమారు కలిసేలా ఏర్పాటు చేయగలరా' నననుగు తూ అడిగాడు వినయ్.

"ఎందుకు లెండి. ఇప్పటికే దాని మన స్సు గాయమైంది. మిమ్మల్ని చూస్తే మరీ డిప్రెస్ అవుతుంది"

"అదేం కాదు, చాలా సీరియస్ మేటర్"




**మ**నం కొనే ప్రతి పోస్టు కార్డు మీదా 44 పైసల తగ్గింపు పొందుతున్నాం. ఎలా అంటే ఒక పోస్టు కార్డు ముద్రణ, సరఫరాలకై తపాలా శాఖ 59 పైసలు ఖర్చు చేస్తోంది. దాన్ని మనం కేవలం 15 పైసలకే కొనుక్కుంటున్నాం.

వాకిట్లో ఎవరితోనో మాట్లాడుతుందని విన్న విజయశ్రీ అమ్మ "ఎవరే అక్కడ" అంది.

"మా ఫ్రెండు అన్న లేవే. ఆమె పుస్తకం తీసుకోవడానికి వచ్చారు"

"లోపల కూర్చోబెట్టచ్చుగా" కేకే సిందామె.

"రండి...... కూర్చోండి" గుమ్మం పక్కకి జరిగి చేయి లోపలికి చూపింది.

"ఫరవాలేదు లెండి. మీ రెల్లి రమణి గారిని పిలుచుకొని వస్తే"

"రండి వెళదాం అంది" విజయశ్రీ చెప్పులు వేసుకొంటూ.

"ఎక్కడికి రమణి వాళ్లింటికా"

"కాదు. పార్కులో ఉండండి. నే నక్కడికి రమణిని పిలుచుకొని వస్తా" అంది.

ఇద్దరు బయలు దేరారు.

* * *

"ఆ విషయంలో మీరు భయపడాల్సిన అవసరం లేదు. వాళ్లది అంత సంఘం, హోదా, వాటిపై నిషా ఎక్కువ. మా వాడి కింత కట్నం ఇచ్చారని గొప్పలుగా చెప్పు కొనే మనస్తత్వం వారిది. అందుకే అడిగి ఉంటారు తప్ప. మాకేం ఆస్తి లేకేం కాదు, మీ డబ్బుల్తో మా ఆస్తి పెంచుకుందామనీ కాదు....." వినయంగా చెప్పాడు.

"మీరు సర్దుకున్నా...... వాళ్లు"

"నే చెబుతున్నాగా మా అమ్మా నాన్నను కట్నం లేకుండా ఒప్పిస్తానని"

"వాళ్లు ఒప్పుకోకపోతే"

"అంతగా వాళ్లకు డబ్బే ముఖ్యమను కుంటే నాకు నువ్వే ముఖ్యమంటాను" చెప్పాడు వినయ్.

ఇద్దరూ మౌనంగా ఉండడం చూసి మధ్యలో కొచ్చింది విజయశ్రీ.

"ఇద్దరికీ ఇష్టం అయితే రిజిస్టర్ మ్యా రేజ్ చేసుకోండి.

"ఒద్దొద్దు. ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"మా అమ్మా నాన్నను ఒప్పిస్తానన్నాగా" అన్నాడు వినయ్.

"అయితే మా నాన్నకు ఉత్తరం రాయించండి" అంది రమణి.

"పెద్దలు చేస్తారనే నమ్మకం మీకింకా ఉందా! విజయశ్రీ అడిగింది వినయ్‌ని.

"ఎందుకు చేయరండీ! వాళ్లనేమీ వాళ్ల జీవితాల్ని నాశనం చేసుకొని మమ్మల్ని కలవమనడం లేదుగా. పెద్ద హృదయా లతో పెళ్లిళ్లు జరిపించమంటున్నాం. అంతేగా. దీవిస్తారు. ఆ నమ్మకం నాకుంది. చెప్పాడు తన్మయంగా వినయ్.

"భేష్! మీ నిర్ణయం అమోఘం! అద్భుతం. మరి పెళ్లి ఏర్పాట్లు చేసుకోవా లిగా. త్వరగా బయల్దేరండి" అంది విజ యశ్రీ.